# గొప్ప మనసు చాటుకున్న పవన్ కల్యాణ్

అల్లూరి-నవభూమి:అల్లూరి జిల్లాలో ఎక్కువగా గిరిజనులు ఉండే గ్రామం పెదపాడు. ఈ గ్రామంలో ఎంతో మంది గిరిజనులు నివసిస్తున్నారు. వారికి కనీసం పాదరక్షలు కూడా లేకుండా నడుస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ (%ఖుఝుఅ ఖుశ్రీఝుఅ%) ఈ గ్రామంలో పర్యటించారు. పవన్‌ను చూడటానికి ఆ గ్రామంలోని పాంగి మిత్తు అనే వృద్ధురాలు వచ్చింది. ఆమెకు కనీసం చెప్పులు లేకుండా తనను చూడటం కోసం రావడాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారు. వెంటనే పక్కనున్న ఉపాధి హామీ సిబ్బంది గురించి ఈ విషయంపై ఆరా తీశారు. ఈ నెల 7వ తేదీన అల్లూరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా "అడవి తల్లిబాట" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ప్రాంతానికి చెందిన పాంగి మిత్తు అనే వృద్ధురాలు పవన్‌ను చూడటానికి వచ్చింది. అయితే ఆమె చెప్పులు లేకుండా ఉండటాన్ని చూసిన పవన్ కల్యాణ్ చలించిపోయారు.వెంటనే అక్కడున్న ఉపాధి హామీ సిబ్బందితో ఈ విషయం గురించి పవన్ కల్యాణ్ మాట్లాడారు. గిరిజనులకు వెంటనే చెప్పులను తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం వారితో మాట్లాడాలని పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బందిని పవన్ కల్యాణ్ ఆ ఊరికి



పంపించారు. గిరిజనులకు కావాల్సిన చెప్పుల సైజులు, ఎంతమందికి చెప్పులు లేవనే వివరాలను కార్యాలయ సిబ్బంది సేకరించింది. అనంతరం 345 మంది గిరిజనులకు ఇంటింటికీ వెళ్లి పాదరక్షలను పవన్ కల్యాణ్ కార్యాలయ సిబ్బంది, స్థానిక సర్పంచ్ వెంకటరావు అందజేశారు.

## విశ్వశాంతి కోసం క్రీస్తు చేసిన త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

### మాజీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు



చింతలపూడి-నవభూమి:చెడుపై మంచి ద్వారానే విజయం సాధించగలమని, హింసను అహింసతోనే జయించగలమాని ద్వేషాన్ని దైవికమైన ప్రేమతోనే అధిగమించగలం అని చెప్పిన క్రీస్తు బోధనలను మననం చేసుకుందామాని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు అన్నారు. శుక్రవారం చింతలపూడి నియోజకవర్గంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శాంతి ర్యాలీ.యేసుక్రీస్తు సిలువలో మరణించిన మంచి శుక్రవారం రోజున క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసముతో పలు గ్రామంలో శాంతి ర్యాలీ, ప్రార్థనలు నిర్వహించారు. ఎస్సీ కాలనీ రోమన్ కాథలిక్ మిషన్ సంఘ ఫాదర్ లు ఆధ్వర్యంలో సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో మరణించిన సంఘటను గుర్తు చేస్తూ సిలువ మోస్తూ ఊరేగింపుగా ఈ శాంతి ర్యాలీ నిర్వహించారు. సిలువను మోస్తూ విశ్వాసులు ఇంటికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదే విధంగా సిఎస్ఐ పరిశుద్ధ దేవాలయంలో, సాల్వేషన్ ఆర్మీ చర్చిలో, ఆర్సిఎం చర్చిల్లో క్రైస్తవులు ఉపవాసముతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజలకు చింతలపూడి నియోజకవర్గ క్రైస్తవులకు ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయమంగళ నాగ వెంకట శ్రీనివాస్ సభ్యత్వ కార్డులు అందజేత



దెందులూరు ఏప్రిల్ 18 నవభూమి :దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశం పార్టీకి 80 లక్షల మంది తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్నారని తెలుగుదేశం పార్టీ పుట్టిందే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసమని పెదపాడు మండలం గుడిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయ మంగళ నాగ వెంకట శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు మండలం గుడిపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల అందజేత కార్యక్రమాన్ని గుడిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయమంగళ నాగ వెంకట శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నాగ వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి కూటమి ప్రభుత్వం అందించి అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత దగ్గరగా అందాల తామంతా కలిసి కృషి చేస్తామని అన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ల సహాయ సహకారాలతో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

## మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె

### పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి





అనంతపురం ఏప్రిల్ 18 నవభూమి :మడకశిర నియోజకవర్గ కేంద్రంలో మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యుడు ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రులు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ , గొట్టిపాటి రవికుమార్, సవితా, సత్యకుమార్ యాదవ్ , పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ బికే పార్థసారథి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , ఇతర ఎమ్మెల్యేలు.మంత్రులకు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.మడకశిర లో ఎమ్మెల్యే నివాసం, టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి తో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు.మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రూ.16 కోట్లతో నూతన 4 విద్యుత్ ఉప కేంద్రాలు ప్రారంభించిన మంత్రులు , ఎమ్మెల్యేలు ఎంపీలు,మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్సీ .నియోజకవర్గంలో రూ.12 కోట్లతో 3 విద్యుత్ ఉపకేంద్రాలకు భూమి పూజ చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు .

## గాలాయగూడెంలో శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని






దెందులూరు ఏప్రిల్ 18 నవభూమి :జిల్లాలోని కోరిన కోరికలు తీర్చే కలపవల్లిగా సంతాన లక్ష్మి గా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం పూజారి వారి ఆడపడుచు గ్రామదేవత శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తన నియోజకవర్గం లో ఉండడం తన అదృష్టంగా నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి స్థానిక కూటమి నాయకులు,ఉత్సవ నిర్వాహకులు, పూజారి శ్రీనివాసరావు కనకదుర్గ, పూజారి అన్నవరం దుర్గమ్మ దంపతులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామస్థులు ఆధ్వర్యంలో ఆలయ సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు..భారీ గజ మాలలతో పాటు అడుగు అడుగున మహిళలు పూలవర్షం కురిపిస్తూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ నాగేశ్వని పేరంటాల తల్లి అమ్మవారికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గ ప్రజల సుఖశాంతులను కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ నాగశ్రీ ఉత్సవాలను గ్రామ టిడిపి అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. జనసేన ముఖ్య నాయకులు పూజారి వెంకటరత్నం నాయుడు. తెలివిత అధ్యక్షులు దొరేపల్లి రమేష్. పూజారి రామచంద్రరావు ఠాగూర్. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉత్సవాలను శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ కొనకల్ల శివమణి గౌడ్ . మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణత కలిసి ఉత్సవాలలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే



చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తనపై ఎల్లప్పుడూ గాలాయగూడెం గ్రామస్తులు చూపిస్తున్న అభిమానం ఎన్నటికీ మరువలేనిది అని, స్థానిక కూటమి నాయకులు గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా అమ్మవారి 4వ వార్షికోత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. నేటి నుంచి ప్రారంభమై 3రోజుల పాటు జరిగే శ్రీ నాగాస్వని పేరంటాల తల్లి ఉత్సవాలను ఎలాంటి అసౌకర్యం లేకుండా విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ , కొనకల్ల శివమణి గౌడ్ .ఏనుగు రామకృష్ణ సహా పలువురు కూటమి నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరు కిలోమీటర్లు తప్పని డోలుమోతలు

మాడుగుల ఏప్రిల్ 18 నవభూమి:మాడుగుల : మండలం లోని అవురువాడ పంచాయతీ సామలమ్మ కొండ శిఖర పశువులు బంధ కొందు గిరిజన గ్రామం.ఈ గ్రామంలో 7 గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తూ ఉన్నారు. సేదరి కొండలరావు (7) గత రెండు వారాల నుండి జ్వరంతో బాధపడుతున్నారు. కొత్తకోట వచ్చి ప్రైవేటు మందులు తీసుకువెళ్లి వాడడం జరిగింది. ఈ గ్రామానికి ఆశా కార్యకర్తలు లేరు. జ్వరం తగ్గకూడదు. తెల్లవారి ఎనిమిది గంటల సమయంలో పశువులు బంద గ్రామం నుండి రావికమతం మండలం తాని నిమానుచెట్టు వరకు డోలిలో తీసుకొని వచ్చి అక్కడినుండి బైక్ మీద కొత్తకోట ప్రభుత్వ హాస్పటిల్ లో వైద్య సేవలు చేపించడం జరిగింది.మా గ్రామానికి మంచినీరు సౌకర్యం లేదు. గొయ్యి తీసుకుని వాటిలో వచ్చినటువంటి నీరును తాగుతున్నాము.మా గ్రామానికి గత నెలలో వి మాడుగుల ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు స్వయాన మా గ్రామానికి వచ్చారు. మంచినీరు లేదని గుర్తించి జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ కి 15 వ ఆర్థిక సంఘం నిధులు నుండి నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలని వి మాడుగుల ఎం.పి.డి.వో ఎస్టిమేట్ మరియు నివేదికని పంపించారు. నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు.మా పి.హెచ్.సి కింతలి వెళ్లాలంటే 10 కిలోమీటర్లు డోలు కట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి. చాలా దూరం మాకు. అందుబాటు అయిన పిహెచ్సి కొత్తకోట దగ్గర వల్ల ఏ జ్వరం వచ్చిన ఇదే మార్గం ద్వారా కొత్తకోట ఆస్పత్రికి వెళ్తూ వైద్యం చేయించు కుంటాము.మా గ్రామానికి కరెంటు




సౌకర్యం లేదు.రాత్రి వేళలో క్రూర జంతువులు మధ్య జీవనం సాగిస్తూ ఉన్నాము. మా గ్రామానికి జన్మన్ పథకంలో భాగంగా విద్యుత్ స్తంభాలు వేసి రెండు నెలలు అవుతుంది.పని వేగంగా చేయకుండా వదిలేశారు. మా గ్రామం అనుకుని జీలుగులో అనే గ్రామం ఉంది. ఈ గ్రామం కూడా ఇదే పరిస్థితి. జనవరి 22వ తేదీన అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి మాకు రోడ్డు సమస్య పరిష్కారం చేయాలని దరఖాస్తు చేసాము. రోడ్డుకి ఎస్టిమేషన్ వేసి పంపించామని పిఆర్ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ వారు నివేదికను అందజేశామని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి మాకు రోడ్డు సమస్య పరిష్కారం చేయవలసిందిగా కోరుతున్నాము.తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలి. ఆదివాసీ జరిగిన సంఘం 5 వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి , జిల్లా గౌరవ అధ్యక్షులు కే.గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# రెడీమేడ్ టెక్స్‌టైల్ పరిశ్రమ ఏర్పాటు చేయండి

◆ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్‌కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి ◆ సానుకూలంగా స్పందించిన మంత్రి టీజీ భరత్

◆ యువత, మహిళలకు ఉపాధి కల్పించాలని వినతి





అనంతపురం ఏప్రిల్ 18 నవభూమి :అనంతపురం జిల్లాలో రెడీమేడ్ టెక్స్‌టైల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి భరత్ నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం ఎంపీ, జిల్లా శాసనసభ్యులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మూడు పార్టీల వైపు నుంచి సమస్యలను, విజ్ఞప్తులను మంత్రి భరత్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ మూడు పార్టీలు బలంగా ఉన్న నేపథ్యంలో నామినేటెడ్ పోస్టులు, ఇతర వాటి విషయంలో అర్బన్ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని మంత్రిని కోరారు. మరోవైపు జిల్లాలో రెడీమేడ్ టెక్స్‌టైల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతపురం నియోజకవర్గంలో ప్రతి ఏటా జనాభా పెరుగుతోందని అయితే అందుకణుగణంగా ఉపాధి అవకాశాలు రావడం లేదన్నారు. ఉపాధి ఆదాయ ఉత్పత్తికి సంబంధించి ఎలాంటి అవకాశాలు లేవన్నారు. దీని వలన చాలా మంది పేదరికంలో ఉన్నారన్నారు. అందుకే అనంతపురం జిల్లాలో రెడీమేడ్ టెక్స్‌టైల్ పరిశ్రమను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ టెక్స్ టైల్ పరిశ్రమ వస్తే వేలాది మందికి ప్రత్యక్ష ఉపాధి లభించడమే కాకుండా అనుబంధ యూనిట్లు ద్వారా ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు. నైపుణ్యం ఆధారిత ఉపాధి ద్వారా ఈ ప్రాంతంలోని యువత, మహిళలను సాధికారపరచడంలో ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరగా ఇలాంటి పరిశ్రమ ఏర్పాటు చేస్తే వేలాది మందికి ఉపాధి మార్గం చూపించినవారమవుతామన్నారు. దీనిపై మంత్రి భరత్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఉన్నత స్థాయిలో చర్చించి కొన్ని టెక్స్ టైల్ పరిశ్రమలతో సంప్రదింపులు చేస్తామని హామీ ఇచ్చారు.

## తాండ్రకి శుభాకాంక్షలు తెలిపిన అంజుమన్ కమిటీ,హెల్పింగ్ హ్యాండ్స్ యువత



బాపట్ల - నవభూమి : మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా తాండ్ర సాంబశివరావు ఎన్నికైన సందర్భంగా అంజుమన్ కమిటి అధ్యక్షులు రహీమ్ జానీ తెలిపారు.నాయకత్వ పటిమతో అందరి మన్ననలు పొందటమే కాకుండా తన మంచి మర్యాదలతో స్వతహాగా నీతి నిజాయితీతో కూడిన నాయకత్వ లక్షణాలు మెండుగా కలిగి ఉండి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం జిల్లాకే గర్వకారణం అన్నారు.బాపట్ల పట్టణంలోని విజయలక్ష్మీపురంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో కమిటీ సభ్యులు,హెల్పింగ్ హ్యాండ్స్ యువతతో కలిసి దుశ్శాలు వాలుతో పూలమాలల వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా పరిసర ప్రాంతాల ప్రజల మన్ననలు పొందటమే కాకుండా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మొదటి సారి జరిగిన ఎన్నికలలో తాండ్ర సాంబశివరావు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడటం సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా రహీమ్ జానీ మాట్లాడుతూ మాజీ సైనికులలో కులమతాలకు అతీతంగా అందరి మన్ననలు పొందుతూ,ప్రజా సమస్యలపై పోరాడుతూ నమ్ముకున్న వారికి ధైర్యాన్ని భరోసాను ఇవ్వగలిగిన సామర్థ్యంతో ప్రజా సేవలో ప్రజా ప్రతినిధిగా సైతం దూసుకుపోతున్న తాండ్ర సాంబశివరావు లాంటి నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి నూతన మొదటి అధ్యక్షునిగా ఎన్నుకోబడటం శుభసూచకం అని తెలియ జేశారు. బాపట్ల పట్టణ హెల్పింగ్ హ్యాండ్స్ యువత అధ్యక్షులు నిసార్ అహ్మద్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలపై నే కాకుండా సామాజిక సేవలోనూ తనదైన శైలిలో దూసుకుపోతూ ప్రజా సమస్యలపై సైతం వీరోచితంగా పోరాడుతున్న సరైన నాయకుడు,ప్రజాప్రతినిధి తాండ్ర సాంబశివరావు లాంటి నాయకత్వ పటిమ కలిగిన ధైర్యశాలి అయిన ప్రజాప్రతినిధిని రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్న మాజీ సైనికులకు మాజీ సైనిక సంక్షేమ సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ అల్లావుద్దీన్,అబ్దుల్ గఫూర్,సయ్యద్ బాషా,మస్తాన్ వలి,అబ్దుల్ మజీద్,అబ్దుల్ రజాక్,అబ్దుల్ సిరాజ్,నిసార్ అహ్మద్,బాజీ,కరిముల్లా,ఇసాక్ మొదలగు అంజుమన్ కమిటీ సభ్యులు హెల్పింగ్ హ్యాండ్స్ యువత,మాజీ సైనికులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు




కర్లపాలెం, ఏప్రిల్ 18 (నవభూమి) :అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం ఎంవిరాజుపాలెంకు చెందిన పేద కుటుంబంకు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛందోలు ఆయుబ్ ( రిటైర్డ్ ఆర్మీ ),షేక్ ఇబ్రహీం, రియాజ్ బేగ్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## మేదరమెట్లలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



మేదరమెట్ల, ఏప్రిల్ 18 (నవభూమి) : మేదరమెట్ల గ్రామంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఒంగోలు ఎపిస్కోలు ప్రార్థన మందిరం కు అనుసంధానంగా ఉన్న రహెబోతు ప్రార్థన మందిరం నందు పాస్టర్ ఆశీర్వాదం నేతృతంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మండలం నలు మూలల నుంచి ప్రజలు మందిరానికి తరలివచ్చి ప్రార్థనలు జరిపారు. ప్రభు యేసుని గీతాలను ఆలపించారు. అనంతరం దైవ సేవకులు దార్ల కోటేశ్వరరావు క్రీస్తు యేసు శిలువ వేయబడుటను గురించి వివరించారు. ప్రభు ఏసుక్రీస్తు మార్గంలో జనులందరూ నడిస్తే పరలోకానికి వెళ్తారని ఆయన చెప్పారు. యేసుని రాకడలో అందరూ ఆయన కోసం ఎదురు చూడాలని పాస్టర్ దార్ల కోటేశ్వరరావు తెలియజేశారు. ఇప్పటినుంచి ఏసుక్రీస్తుని గుర్తుతెరిగిన బిడ్డలుగా ఉండాలని అన్నారు.

## జిల్లా ఇంచార్జి మంత్రికి స్వాగతం పలికిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం ఏప్రిల్ 18 నవభూమి : జిల్లా ఇంచార్జి మంత్రి , రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, పుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి,జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా. అనంతపురంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జి మంత్రి , రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, పుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరికలు




ఉప్పలగుప్తం (నవభూమి) :ఉప్పలగుప్తం మండలం వానపల్లి పాలెం గ్రామంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ కార్యకర్తలతో మమేకమై పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన శ్రీకాంత్ గపార్టీ నాయకులు కార్యకర్తలు సాలువ కప్పి సత్కరించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ధోనిపాటి మీర సాహెబ్ మరో పదిమంది కార్యకర్తలు శ్రీకాంత్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్లా నాయుడు, నల్లా సూర్యప్రకాష్ (బుజ్జి), , మోటూరి సత్యంకాపు, చీకట్ల కిషోర్, నల్లా శ్రీను, మెట్ల శ్రీను, నల్లా ఆదినారాయణ, పేయ్యల శ్రీనివాస్, నల్లా వీరభద్రం, పల్లి చందర్రావు, వల్లూరి ఏడుకొండలు, మోకా దుర్గారావు, నల్లా రమేష్, పినిపే ప్రదీప్, నల్లా శ్రీనివాస్, పేట్లా సిద్దు శ్రీకాంత్ వెంట పాల్గొన్నారు.

## మర్రిపాడు మూగబోయిన ఏటీఎం

### అధిక వసూలు పాల్పడుతున్న నెట్ యాజమాన్యం

### మర్రిపాడు గ్రామస్తుల ఆవేదన




మర్రిపాడు, (నవభూమి) :మండల కేంద్రమైన మర్రిపాడు లోని ఎక్కువ గ్రామాలు పేరుగాంచిన మర్రిపాడు సెంటర్లో ఏటీఎం లేక ఇబ్బంది గురి అవుతున్నారు. కనీసం 200 తీసుకోవాలన్న నెట్ యాజమాన్యాలు పది రూపాయలు వసూలు చేస్తున్నారు ఇదేమని అడిగితే మేమింతే తీసుకునేది దీటుగా సమాధానం చెబుతున్నారు మర్రిపాటి సెంటర్లో మూగ ఏటీఎం ను బ్యాంకు అధికారులు చర్యలు తీసుకొని పునరుద్ధరించాలని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు



## సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల వెల్లువ

**విశాఖపట్నం-నవభూమి :**వివిధ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలందించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆశావహులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక అధికారులకు కత్తిమీద సాములా మారింది. అంతేకాదు రుణాలు మంజూరయ్యేలా చూడాలంటూ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులకు వినతులు వెల్లువెత్తుతుండడంతో వారంతా తల పట్టుకుంటున్నారు.బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి రుణాలను అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు ఈ ప్రక్రియను పూర్తిగా పక్కనపెట్టేయడంతో ఆశావహుల సంఖ్య భారీగా పెరిగిపోయింది. జిల్లాలో బీసీ, ఈబీసీ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్లకు 2,368 యూనిట్లను ప్రభుత్వం మంజూరుచేసింది. ఇందుకోసం 18,984 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల తొలి విడతగా 400 మందికి అధికారులు రుణాలను మంజూరుచేశారు. రెండో దశలో మిగిలిన మొత్తం యూనిట్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి, రుణాలు అందించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ, ప్రభుత్వం విధించిన గడువులోగా గ్రౌండింగ్ చేయడం కష్టతరంగా మారిందని చెబుతున్నారు.విపరీతమైన పోటీ జిల్లాకు మంజూరుచేసిన యూనిట్ల మేరకు చూసుకుంటే ఒక్కో యూనిట్‌కు కనీసం నలుగురు నుంచి పది మంది వరకు పోటీ పడుతున్నారు. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను ఎంపీడీవోలు, జోనల్ కమిషనర్లకు ప్రభుత్వం అప్పగించింది. వీరు స్థానిక నేతల ద్వారా అందిన జాబితాకే ప్రాధాన్యమిస్తారన్న ప్రచారం నేపథ్యంలో దరఖాస్తుదారులంతా నేతల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలను ఇప్పటికే పూర్తిచేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు కోనా చేయూత



**బాపట్ల – నవభూమి :** వైసీపీ పిఎసి మెంబర్,మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి దాతృత్వం చాటుకున్నారు.నియోజకవర్గంలోని మురుకుండపాడు గ్రామంలో బెజ్జం శాంతి బాబుకి సంబంధించిన ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో రూ.20000ల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న బాధితులకు ఇతర కార్యక్రమాలకు సహాయం చేయడంలో ఎప్పుడు కొనసాగిస్తూనే ఉంటానన్నారు.అనంతరం బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన రేగుల గడ్డ వినయ్‌కుమార్ వరి కుప్ప పిడుగుపాటుకు కాలిపోవడంతో అ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిని కృష్ణమూర్తి,మూలపాలెం సర్పంచ్ బాలిమేర అనిల్‌కుమార్,కటికల యెహోషువ, ఏడుకొండలు రెడ్డి,పి.గోపి,కొక్కిలిగడ్డ చెంచయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సిఎస్ఐఆర్సియం చర్చీలలో గుడ్ ఫ్రైడే పండుగ వేడుకలు

### ఆర్సియం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన సిలువ యాత్ర





**పెద్దకడబూరు ఏప్రిల్ 18 (నవభూమి) :**పెద్దకడబూరు మండల కేంద్రంలోని స్థానిక ఆర్సీఎం,సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఏడు శుక్రవారాల్లో చివరి శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆర్.సి.యం చర్చి వారు ఫాదర్ సంజీవ్ కుమార్ సంఘ పెద్దల ఆధ్వర్యంలో సిలువ యాత్ర నిర్వహించారు. అలాగే సి ఎస్ ఐ సంఘ కాపరి ముత్తు మనోహర్ బాబు అలాగే సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఏసు సిలువపై పలికిన ఏడు మాటల మొదటి మాటగా తండ్రి మీరు ఏమి చేయుచున్నారు వీరు ఎరుగరు గనుక వీరు క్షమించుము రెండో మాటగా నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు మూడవ మాటగా అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి నాలుగో మాటగా నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి ఐదవ పాతముగా నేను దప్పి గొనుచున్నాను ఆరో మాటగా సమాప్తమైనది ఏడవమాటగా తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను ఈ ధ్యానాంశములు విశ్వాసులకు పాస్టర్లు సందేశమిచ్చారు.మానవాళి కొరకు ఏసుక్రీస్తు తన ప్రాణాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు.యేసు క్రీస్తు కలిగి ఉన్న గుణాలను ప్రతిఒక్కరు కలిగివుండాలని హితవు పలికారు.ఈ వేడుకలలో సంఘ పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కంబళదిన్నె గ్రామ శివారుల్లో కర్నాటక మద్యం స్వాధీనం

### రచ్చమర్రికి చెందిన శివశంకర్,కంబళదిన్నెకు చెందిన బోయ ఉసేని అరెస్ట్

**పెద్దకడబూరు ఏప్రిల్ 18 (నవభూమి) :**పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామ శివారుల్లోని మారెమ్మ అవ్వగుడి సమీపంలో ఇన్నోవా కారులో 40 బాక్సుల కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కోసిగి ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఇందులో రచ్చమర్రికి చెందిన శివశంకర్,కంబళదిన్నెకు చెందిన బోయ ఉసేని అనే ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు.మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సీఐ వెల్లడించారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను తప్పకుండా అరెస్టు చేస్తామని తెలిపారు మండలంలోని గ్రామాల్లోనూ కర్ణాటక మద్యం అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.



### ఉయ్యూరులో 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను

# ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

- ◆ సాక్షిలో విద్యుత్ బిల్లులు పెరిగినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారు ◆ వైసీపీ పెంచిన విద్యుత్ ఛార్జీలే ప్రజలపై పెనుభారంగా మారాయి
- ◆ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి చార్జీలు పెంచలేదు ◆ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్





**పెనమలూరు, ఏప్రిల్ 18 (నవభూమి)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు పెంచలేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకు విద్యుత్ చార్జీలను తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది గాని, విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. వైసీపీ అధికారిక పత్రిక సాక్షి కూటమి ప్రభుత్వం పై బురద జల్లే విధంగా విద్యుత్ చార్జీల విషయంలో అసత్య ప్రచారం చేస్తుందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెంచిన విద్యుత్ చార్జీలనే ప్రజలు నేటికీ పెను భారంగా మోస్తున్నారని మంత్రి వివరించారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం లోని ఉయ్యూరులోని టిడ్కో గృహ సముదాయంలో కొత్తగా ఏర్పాటు చేసిన 33 /11 కెవి సబ్ స్టేషన్ ను మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తో పాటు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజానీకానికి నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కొత్త సబ్ స్టేషన్ లను అందుబాటులోకి తీసుకొని వస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పారిశ్రామిక అవసరాలకు, పోర్ట్ పనులకు అనుకూలంగా విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ శాఖ తగు చర్యలను తీసుకుంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో 132 కెవి సబ్ స్టేషన్ ను నిర్మించేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి పూర్తి స్థాయిలో రిపోర్ట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. ఈ రెండు పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే అన్నదాతలకు పగటిపూటే నిరంతరాయ విద్యుత్ అందించే అవకాశం ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. పీఎం సూర్య ఘర్ ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీలను తగ్గించుకోవడంతో పాటు





వినియోగదారుడే, ఉత్పత్తిదారునిగా మారవచ్చని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. కొంతమంది వైసిపి నాయకులు పనిగట్టుకుని మరి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పినా కానీ ఆ పార్టీ నాయకుల తీరు మారలేదని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తుంటే, ఉన్న పెన్షన్లను తొలగిస్తున్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.గ్రీన్ ఎనర్జీకి ఆంధ్రప్రదేశ్ అనుకూల ప్రాంతమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచితే, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీలో పెట్టుబడిదారులను భయపెట్టి రాష్ట్రం నుంచి తరిమేసినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. అయితే కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపి పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి రాయలసీమ తర్వాత ప్రకాశం జిల్లా అత్యంత అందమైన ప్రదేశంగా మారిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు.

### నాయునపల్లె అటవీ భూములను

# పరిశీలించిన బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్

- ◆ రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్డీవో ◆ అటవీ - ప్రభుత్వ , కొండ పోరంబోకు ప్రభుత్వ భూములను సుమారు 400 ఎకరాలు ఆక్రమించుకున్నట్లు నిర్ధారణ ◆ నవభూమి వార్తకు స్పందన

**కాశినాయన ఏప్రిల్ 18 ( నవభూమి ) :** కడప జిల్లా కాశి నాయన మండలంలోని నాయున పల్లె రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 217 , అటవీ భూమి , మరియు , సర్వే నంబర్ 128 , 129 -1 , 130 , 144 లల్లోని ప్రభుత్వ భూమి , కొండ పోరంబోకు భూములను , బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి , తమ్ముడు మండల జెడ్పిటిసి సభ్యుడు , సత్యనారాయణ రెడ్డి , అతని పెదనాన్న కుమారుడు , పెద్ద సత్యనారాయణ రెడ్డి , మరియు ,అతని , అనుచరులు , గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ అడ్డుపెట్టుకొని , సుమారు 100 ఎకరాలు వరకు ఆక్రమించుకున్నారు. అందులో 30 ఎకరాలు వరకు చుట్టు ముళ్ళ కంచే ఏర్పాటు చేసుకొని అరటి ,తదితర పంటలు సాగు చేస్తున్నారు. అతని అనుచరులు కూడా మరో 100 ఎకరాలు ఆక్రమించుకున్నట్లు స్థానిక గ్రామస్తులు తెలియచేశారు. ఈ విషయంపై ఈనెల 11 వ తేదిన " నవ భూమి " దినపత్రికలో , భూ దందాలో . . . సరిలేరు మీకేవ్వరు , నాయున పల్లెలో భూ కబ్జాలు , అలాగే 17 వ తేదిన " ఆటవీ భూమి ఆక్రమణ " అనే కథనాలు వరుసగా ప్రచురించడంతో జిల్లా కలెక్టర్ చెరుకురి , శ్రీధర్ , ఆదేశాల మేరకు బద్వేల్ ఆర్డీవో , చంద్ర మోహన్ , ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు శుక్రవారం మండలంలోని నాయున పల్లె రెవెన్యూ గ్రామంలో అటవీ భూములు , ప్రభుత్వ భూములను , కొండ పోరంబోకు భూములను, పరిశీలించారు. రెవిన్యూ అధికారులపై బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు , అటవీ భూములను , ఆక్రమించుకుంటుంటే నిద్ర నిద్రపోతున్నారా ? అని చురకలు అంటించారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకొని రాజకీయ నాయకులు , వాళ్ళ అనుచరులు , ప్రభుత్వ భూములను అటవీ భూములను ఆక్రమించుకున్నారు. కొంత మంది స్థానికులు వాళ్లను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ , అటవీ భూములను ఆక్రమించుకున్నారు. మీరు ఆక్రమిస్తే మేము చూస్తా ఉంటామా మేము కూడా ఆక్రమించుకుంటాం మేము చేసుకొనే భూమిని ప్రభుత్వం ఒకవేళ ఆక్రమించుకుంటే మీ భూమిని కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటుంది కదా ! అనే దోరణిలో స్థానిక గ్రామస్తులు కూడా కొంత మంది భూ అక్రమలకు పాల్పడినట్లు



సమాచారం. భూ అక్రమ దారులు సుమారు 400 ఎకరాలు వరకు అటవీ, ప్రభుత్వ భూములను , ఆక్రమించుకున్నట్లు ఒక నిర్ధారణకు వచ్చారు. అతి త్వరలో ఎంతటి పెద్ద వాలైనా అటవీ , ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ భూముల ఆక్రమణ పై అత్యాధునిక పరికరాలు అయినా పెద్ద పెద్ద డ్రోన్ కెమెరాలతో అక్కడ మొత్తం ఏంత విస్తీర్ణంలో భూమి ఉందనే దానిపై రెవిన్యూ శాఖ సిబ్బంది త్వరలో జీపీఎస్ ద్వారా కొలతలు వేస్తాము అన్నారు. దాని ఆధారంగా అందులో అటవీ ,ప్రభుత్వ భూములను, కొండ పోరంబోకు ప్రభుత్వ భూములు ఏంత మేర ఉన్నాయి . ఏంత మేరకు ఆక్రమించుకున్నారు అనే లెక్క తేల్చనున్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీను అడ్డు పెట్టుకొని కొంతమంది వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు , అందిన కాడికి దోచుకున్నారు , ఈ వ్యవహారంపై ఇప్పటికే స్థానికంగా ఉన్న మండల కూటమి నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు సమాచారం , మరో వైపు రెవిన్యూ రికార్డులు తారుమారు చేసి , స్థానికేతరులైన అయిన కలస పాడు మండలం చెన్నుపల్లే గ్రామానికి చెందిన కొంత మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు అయిన ఆర్మీ వ్యక్తుల పేర్లను అడ్డుపెట్టుకొని వాళ్ళ పేర్ల మీద సుమారు 30 ఎకరాలు ఆన్ లైన్ చేసినట్లు సమాచారం , అలాగే గ్రీన్ ఫీల్డ్ భూముల పేరుతో కూడా కొంత మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డ దారిలో రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతి త్వరలో నిగ్గు తేలుస్తాం అని బద్వేల్ ఆర్డిఓ చంద్ర మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు , తహసిల్దార్ , వెంకట సుబ్బయ్య , ఆర్ ఐ , అమర్ నాథ్ రెడ్డి , సర్వేయర్ స్వరూప్ పాల్గొన్నారు.

# 33 నెలలుగా జీతాల్లేవ్!

**జంగారెడ్డిగూడెం-నవభూమి :**ముప్పైమూడువేల ఎకరాల ఆయకట్టు, నాలుగు వేల నాలుగు వందల టీఎంసీల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టు, 53 కిలోమీటర్ల కుడి, ఎడమ ప్రధాన కాల్వలు, మూడు మండలాల పరిధిలోని పది వేల ఎకరాల ఆయకట్టు ఉన్న 290 ఎకరాల మైనర్ ఇరిగేషన్ చెరువులు.. వీటన్నింటినీ మెయింటైన్ చేయడానికి ఎంత మంది సిబ్బంది ఉన్నారో తెలుసా.. కేవలం ఆరుగురు నామినల్ మస్టర్ రోల్ (ఎన్ఎంఆర్) సిబ్బంది మాత్రమే అంటే నమ్ముతారా.. ఇంత పెద్ద ప్రాజెక్టులో రేయింబవళ్లు కష్టపడుతున్న ఆ ఆరుగురికి కనీసం ప్రతీ నెలా ఇచ్చే జీతం వస్తుందా.. అంటే అదీ లేదు. 33 నెలలుగా జీతాలు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటు న్నారు. కుటుంబాలను పోషించేందుకు అప్పుల పాలై రోడ్డున పడుతున్నారు.జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెంలో శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ జలాశయం పరిధిలో పని చేయడానికి 2015లో అప్పటి ప్రభుత్వం వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.సత్యనారాయణను రూ.18 వేల జీతా నికి, హెడ్ మజ్దూర్‌లుగా ఎస్.వీరేంద్ర, టి.అశోక్, డి.గాంధీలను రూ.16 వేల జీతానికి, వాచ్‌మెన్‌లుగా ఎస్.శేఖర్ బాబు,పి.లక్ష్మణ్‌లను రూ.15 వేల జీతానికి ఎన్ఎంఆర్‌లుగా విధుల్లోకి తీసుకుంది. గత పదేళ్లుగా వీరు అదే జీతానికి తమ ఉద్యోగ బాధ్య తలు నిర్వహి స్తున్నారు. ఎర్రకాలువ ప్రాజెక్టు హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా ఏటా ప్రాజెక్టు నిర్వహ ణకు రూ.15 లక్షల వరకు నిధులు వచ్చేవి. ఆ నిధులతో ప్రాజె క్టు నిర్వహణ చేస్తూనే ఎన్ఎంఆర్ సిబ్బంది ఆరు గురికి జీతాలు సక్ర మంగానే ఇచ్చేవారు. 2022 ఆగస్టు నుంచి అప్పటి వైసీపీ ప్రభు త్వం నిధులను నిలిపి వేసింది. దీంతో దాదాపు 33 నెలల నుంచి ప్రాజెక్టు నిర్వహణకు నిధులూ లేవు, సిబ్బందికీ జీతాలు లేవు.ఆరుగురిపైనే భారం..ఎర్రకాలువ ప్రాజెక్టు పరిధిలో 25 మంది సిబ్బంది పలు బాధ్యతలు నిర్వహించాల్సి ఉండగా వారందరి బాధ్య తలు ఈ ఆరుగురే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఒక డీఈ, ఒక ఏఈ ఉండాల్సి ఉండగా ఇటీవల ఇక్క డ పనిచేసిన డీఈ రాంబాబు పదోన్నతిపై వెళ్ళారు. ప్రస్తుతం ఏఈ మాత్రమే ఇక్కడ ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా రసూల్ మరోసారి నియామకం



**ఒంగోలు, ఏప్రిల్ 18 (నవ భూమి)** ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ రసూల్ రెండవసారి నియమితులైనందుకు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను ఈ పదవిలో రెండవసారి నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్ షర్మిలా రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా కు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతం కోసం నిష్టతో, నిబద్ధతతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను మరింతగా వ్యాప్తి చేయడమే తన ముఖ్య లక్ష్యమని, పార్టీకి తన శక్తి వంచన లేకుండా, తగిన విధంగా సేవలందిస్తానని తెలిపారు.ఇది కేవలం పదవి కాదు... అని, పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక" అని షేక్ రసూల్ పేర్కొన్నారు.

## మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్‌కి సత్కారం



**మాడుగుల ఏప్రిల్ 18 నవభూమి :**మాడుగుల : మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన టీడీపీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు ను శుక్రవారం దుర్గాదేవీ ఆలయం లో ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ముందుగా అమ్మవారి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్వీ కొండలరావు, ఏ.ఎన్.వీ.ప్రసాద్ , కె.దేముడు ,జి.జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## 21న చీరాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**బాపట్ల –నవభూమి :** ఈ నెల 21వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజల సౌలభ్యం కోసం చీరాల నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లుఆయన తెలియజేశారు. చీరాల నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## జిల్లా ఇంచార్జి మంత్రికి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం ఏప్రిల్ 18 నవభూమి :**జిల్లా ఇంచార్జి మంత్రి , రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అనంతపురంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ జిల్లా ఎస్పీ జగదీష్ ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాదు, గుమ్మనూరు జయరాము, బండారు శ్రావణిశ్రీ అధికారులు పాల్గొన్నారు.

## నూతన రథ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల – నవభూమి :** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామికి నూతన రథం నిర్మాణం పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శుక్రవారం పరిశీలించారు. రథం నిర్మాణం జరుగుతున్న పనుల అడిగి తెలుసుకున్నారు.



# ఇదీ జిల్లాలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య

**విశాఖపట్నం-నవభూమి :**జిల్లాలో ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య దాదాపు ఆరు లక్షలకు చేరింది. ఇందులో ఐటీ అనుబంధ రంగాలతో పాటు ఇంజనీరింగ్, డిగ్రీ, వృత్తి విద్యా కోర్సులు పూర్తిచేసినవారు, నిరక్షరాస్యులు ఉన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు పెంచడం, శిక్షణ అందించడం, వర్క్ ఫ్రమ్ హెూమ్ వైపు మొగ్గుచూసే వారిని గుర్తించడానికి గత నెలలో సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు.సర్వేలో జిల్లాలో 19 నుంచి 50 ఏళ్లలోపు 6,31,260 మంది నుంచి వివరాలు సేకరించారు. దీనికి పలు అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నారు. ఎలాంటి ఉపాధి లేనివారు 10,361 మంది ఉన్నారని గుర్తించగా, ఐటీ, అనుబంధ రంగాల కోర్సులు, డిగ్రీలు చేసినవారు 3,15,630 మంది ఉన్నారని తేల్చారు. ఏదో ఒక ఉద్యోగం చేస్తున్నవారు 56,355 మంది, ఏ ఉద్యోగమూ లేని వారు 2,59,275 మంది ఉన్నారు. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి అర్హత ఉండి ఉపాధి లేని వారి సంఖ్య 26,094, పదో తరగతి పూర్తిచేసినవారు 51,907, ఇంటర్ చదివినవారు 53,412, డిప్లమో చేసినవారు 21,222 మంది ఉన్నారు. డిగ్రీలో కామర్స్ పట్టభద్రులు 14,645 మంది, ఆర్ట్స్ పట్టభద్రులు 10,965 మంది, ఇతర సబ్జెక్టులు చదివిన పట్టభద్రులు 55,937 మంది, వైద్య విద్య పూర్తిచేసినవారు



519, న్యాయ పట్టభద్రులు 479, పీజీ చదివినవారు 22,589 మంది, పీహెచ్‌డీ తీసుకున్న 563 మంది, ఇతరులు 10,302 మంది ఏ ఉపాధి లేని వారిగా గుర్తించారు.

## మోడల్ ప్రైమరీ పాఠశాలగా ఎం.కోడూరు పాఠశాల





**మాడుగుల ఏప్రిల్ 18 నవభూమి :**మాడుగుల : ఒకటి రెండు తరగతులకు పరిమితమైన ఎం.కోడూరు ప్రాథమిక పాఠశాల ను మోడల్ ప్రైమరీ పాఠశాల గా అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది అని హెచ్.ఎమ్ పి.శ్రీనివాసరావు , స్కూల్ కమిటీ చైర్మన్ వీ.కిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా హెచ్.ఎమ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య వందకు పెంచాలనే ఉద్దేశంతో ఇంటింటా ప్రచారం చేస్తున్నామని అన్నారు.పాఠశాలలో ఐదుగురుఉపాధ్యాయులు , ప్రత్యేక ఆంగ్ల భోధన , డిజిటల్ తరగతులు ,ఇంటర్నెట్ సదుపాయం ఉందని తెలిపారు.

## మల్లెలవారిపాలెంలో శిలువ యాత్ర

### భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్ధనలు

### యేసు ప్రభువు శిలువలో పలికిన ఏడు మాటలు ధ్యానం



**బాపట్ల - నవభూమి :** సర్వమానవాళి విమోచనకు ప్రభువైన క్రీస్తు శిలువను మోసి,ప్రాణాలు అర్పించిన రోజును గుడ్ ఫ్రైడేగా క్రైస్తవులు శుక్రవారం జరుపుకున్నారు.దీంతో చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పాటలు పాడి, ప్రార్థనలు నిర్వహించారు.40 రోజులుగా చేపట్టిన ఉపవాస దీక్షలను విరమించారు.కర్లపాలెం మండల పరిధిలోని పేరలి గ్రామంలోని మల్లెలవారిపాలెంలో ఏసు ప్రభు వేషదారణలో మల్లెల శోభన్ బాబు శిలువ యాత్ర సాగింది.క్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించారు.భుజంపై శిలువను ధరించి,క్రీస్తు గీతాలాపన,ఆరాధన చేస్తూ గ్రామంలో శిలువ యాత్ర సాగింది.అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి,ఉపవాస దీక్షలను విరమించారు.శిలువ యాత్రలో పాస్టర్ సోమయ్య,సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ గోరెముచ్చు వీరయ్య,పేర్లి ఇమ్మనియేలు,జోగి బెనర్జి, మేకల శ్రీను,కాగిత ఏసుబాబు,మల్లెల హరిబాబు,గేర ప్రేమ్ చందు,పెద్ద ఎత్తున మహిళలు, యువకులు,చిన్నారు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి

### ఎంపీడీవో జయరాముడు వెల్లడి



**పెద్దకడబూరు ఏప్రిల్ 18 (నవ భూమి) :**పెద్దకడబూరు మండలం లోని మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాలలోనూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏపీ ప్రభుత్వం నిరుద్యోగ యువత,స్వయం ఉపాధి పథకాలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలని నిర్ణయించిందని ఎంపీడీవో జయరాముడు అన్నారు.ఈ మేరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,ఏప్రిల్ 11 నుంచి ఆన్ లైన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు.తాజాగా ఆన్ లైన్ అప్లికేషన్లు ఓపెన్ అయ్యాయని అర్హులైన ఎస్సీ అభ్యర్థులు స్వయం ఉపాధిపై రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి: అధికారి వై వెంకటేశ్వర్లు.

**బాపట్ల - నవభూమి :** అగ్నిమాపక వారోత్సవాలు- 2025 లో బాగంగా ఐదవ రోజు శుక్రవారం బాపట్ల పట్టణములోని కోన ఫిలిం స్టేషన్, హెచ్.పీ గ్యాస్ గోడౌన్స్ నందు బాపట్ల అగ్నిమాపక కేంద్రం వారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెచ్.పీ గ్యాస్ కూడా కోన ఫీలింగ్ స్టేషన్ సిబ్బందికి గ్యాస్ సిలిండర్ లీక్ అయినప్పుడు తీసుకునే జాగ్రత్త సిబ్బందికి తెలియజేశారు. కోనా ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బందికి ఆఫీస్ బాయ్స్ కు పెట్రోల్ బంక్ లో జరిగే అగ్ని ప్రమాదాలకు అగ్ని ప్రమాదాల గురించి నివారణ పద్ధతుల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వాటర్ డెమో, ఫోమ్ డెమో, ప్రకృతి విపత్తుల వలన జరిగే ప్రమాదముల గురించి వివరించి డెమో చూపించి ఫైర్ ఎక్సటింగుషర్స్ ఉపయోగించి అగ్ని ప్రమాదములు నివారించే పద్ధతులు వారికి పూర్తిగా అవగాహన కల్పించామని ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ మునాఫ్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.









### అక్రమ రవాణా,నేరాల నియంత్రణ

# లక్ష్యంగా వాహన తనిఖీలు

◆ వాహనదారులు ప్రతి ఒక్కరు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి :జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల - నవభూమి :** అక్రమ రవాణా,నేర నియంత్రణ లక్ష్యంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.గురువారం రాత్రి 9:00 నుండి 11 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చెయ్యడం జరిగింది. చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్,బస్టాండ్ సెంటర్,పేరాల గేటు వద్ద,ఈపురుపాలెంలో,బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్లో జరిగిన వాహన తనిఖీలలో ఎస్పీ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్,బాపట్ల,చీరాల,రేపల్లె డిఎస్పీలు,ఏఆర్ డి.ఎస్.పి, ట్రైనీ డిఎస్పీలతో కలిసి జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలను ఎంచుకొని జిల్లాలోని 31 ప్రదేశాలలో,3799 వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. వీటిలో సరైన ధ్రువపత్రాలు లేని 136 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు.268 వాహనాలకు చలానాలు విధించారు,మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 14 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం చేశారు.వారిని సంబంధిత కోర్టులో హాజరుపరచనున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలు ప్రవేశించకుండా నిరోధించటానికి,నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు,సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పొందించడానికి,అక్రమ రవాణాను కట్టడి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు.ప్రజలు రోడ్డు భద్రత నియమాలను,వాహన చట్టాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.కారులలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు.వాహనదారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండాలన్నారు.సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఉంటామని తెలిపారు.జిల్లాలో నేరాలను నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ తీసుకునే చర్యలకు జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

### పుట్టపర్తి సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలను

# రాష్ట్ర పండుగగా గుర్తించండి

◆ బాబా 100 వ జయంతి వేడుకలకు ప్రభుత్వం ద్వారా విధులు కేటాయించండి ◆ జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ◆ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరిన ఎమ్మెల్యే

**అనంతపురం ఏప్రిల్ 18 నవభూమి :**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం తగిన ఉత్తర్వులు ఇచ్చే విధంగా చూడాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ప్రత్యేకంగా కోరారు. మడకశిర నియోజకవర్గంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి తో పాటు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి నూతన సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రులు అనగాని సత్యప్రసాద్ గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఏడాది నవంబర్ మాసంలో భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలు నిర్వహించనున్నారని ఆ వేడుకలకు దేశ విదేశాల నుంచి సుమారు 11 లక్షల మంది భక్తులు విచ్చేస్తారని మంత్రి దృష్టికి తీసుకుపోయారు అంతేకాకుండా బాబా వేడుకలకు దేశ ప్రధానితో పాటు వివిధ రాష్ట్రాల గవర్నర్లు ముఖ్యమంత్రులు మంత్రులు న్యాయమూర్తులు విదేశాల నుంచి పలువురు వీఐపీలు పుట్టపర్తికి విచ్చేస్తారని అందుకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.885 కోట్లు అవసరమవుతాయని జిల్లా అధికారులు ఇచ్చిన అంచనా మేరకు ప్రభుత్వం నిధులు మంజూరయ్యాల చూడాలని కోరారు. ఈ విషయంపై మంత్రి అనగానే సత్యప్రసాద్ స్పందిస్తూ ఇప్పటికే ప్రభుత్వం రూ 100



కోట్లను కేటాయించే విధంగా చర్యలు తీసుకుందని ఇంకా మరో రూ.100 కోట్లను కేటాయించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో కొత్తగా ఐదు సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. సబ్ స్టేషన్ లతోపాటు రైతులకు సంబంధించిన వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ పరికరాలు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గానికి అవసరమయ్యే సబ్ స్టేషన్ లతోపాటు విద్యుత్ పరికరాలను మంజూర ఎలా తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి హామీ ఇచ్చారు.

# నామినేటెడ్ పదవులపై పెదవి విరుపు

**భీమవరం-నవభూమి :**నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న నేతల్లో నైరాశ్యం నెలకొంది. నెలలు గడిచినా పదవులు పొందలేకపోతున్నామన్న అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోంది, రాష్ట్ర, జిల్లా స్థాయి పదవులను ఆశించిన వారు ఇప్పుడు లోలోన మదనపడుతున్నారు. ప్రధానంగా ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి భంగపడ్డ నేతలు డీలా పడుతు న్నారు. అధిష్ఠానం వద్ద తమ మనోగతాన్ని వెల్లడిస్తున్నారు. తాము చూసుకుంటామని అధిష్ఠానం భరోసా ఇస్తున్నప్పటికీ ఆచరణలో చూపడం లేదు. జిల్లా స్థాయి పదవులు ఆశించే నాయకులు సైతం ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు తెన్నులు చూస్తున్నారు. తమ పరిస్థితి ఏమిటనే విషయంపై తేల్చుకోలేకపోతున్నారు. అధిష్ఠానం నుంచి ఎటువంటి సంకేతాలు రావడం లేదు. నామినేటెడ్ పదవులు ఊరిస్తున్నాయి. ఇతర నియోజకవర్గాలకు పరిశీలకులుగా పనిచేసి అధిష్ఠానం మన్ననలు పొందిన నాయకులు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. అయినా ఇప్పటి వరకు ఎటువంటి వర్తమానం రాలేదు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులను ఇస్తామంటూ నియోజకవర్గ ఇన్‌చార్జిలకు అధిష్ఠానం భరోసా ఇచ్చింది. తొలుత కార్పొరేషన్ పదవులు, తర్వాత ఎమ్మెల్సీ పదవి ఇస్తామంటూ అధిష్ఠానం నుంచి భరోసా పొందిన ఇన్‌చార్జిలు జిల్లాలో ఉన్నారు. డీసీసీబీ చైర్మన్ పదవిని ఆశిస్తున్న నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యేలను ఒప్పించి తమ ప్రతిపాదనలు అధిష్ఠానం ముందుంచారు.త్రిశంకు స్వర్గంలో త్రిసభ్య కమిటీలురాష్ట్ర, జిల్లా స్థాయి పదవులను ఆశిస్తున్న వారిలో అసంతృప్తి ఒక ఎత్తయితే సహకార సంఘాలు, ఆలయ ట్రస్టీల్లో పదవులపై తహతహలాడుతున్న కేడర్ కూడా డీలా పడుతోంది. రోజులు గడచిపోతున్నాయంటూ ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 122 సహకార సంఘా లున్నాయి. వాటికి త్రిసభ్య కమిటీలు వేయాలని ప్రభుత్వం భావించించింది. ఆరు నెలల కాలానికి కమిటీలు వేసేలా నిర్ణయం తీసుకుంది. జిల్లాలో కూటమి నేతలకు సంకేతాలు పంపింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య సయోధ్య కుదిరింది. సొసైటీలను సర్దుబాటు దిశగా అధిష్ఠానానికి జాబి తాలు పంపించారు. ఒకటి రెండు నియోజకవర్గాల్లోనే కొద్దిపాటి సొసైటీలపై అధిష్ఠానం తర్జనభర్జన పడుతోంది. తెలుగుదేశం, జనసేన నుంచి పేర్లు వెళ్లాయి. దానిపై అధిష్ఠానం క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరాతీసింది. జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లోనే ఇటువంటి పరిస్థితి నెలకొంది. ఒకటి రెండు సొసైటీలపై తెలుగుదేశం, జనసేన కన్నేశాయి. మిగిలిన చోట్ల ఎటువంటి



ఇబ్బంది లేకున్నా అధిష్ఠానం త్రిసభ్య కమిటీలు నియమించడంలేదు. కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత అప్పటి వరకు ఉన్న త్రిసభ్య కమిటీలను రద్దు చేశారు. సొసైటీలకు పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమించారు. ఆరు నెలలు గడువు ముగిసిన తర్వాత మళ్లీ పొడిగించారు. మరోవైపు త్రిసభ్యకమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం వివరాలు సేకరించి జాబితాలను రప్పించుకుంది. అయినా సరే నియామకాలు చేపట్టలేదు. దీనిపై కేడర్‌లో రోజు రోజుకూ అసంతృప్తి పెరుగుతోంది.గడువు దాటితే మరొకరికి అవకాశం నామినేటెడ్ పదవులను సకాలంలో నియమిస్తే కేడర్‌కు సంతృప్తి. గడువు తీరిన తర్వాత ఆ పదవులను కొత్తవారికి ఇచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మార్కెట్ కమిటీలను ఏడాది కాలానికి నియమిస్తారు. గడువు ముగిస్తే రిజర్వేషన్ ఆధారంగా మరో కమిటీకి అవకాశం ఉంటుంది. ఇప్పటికే 11 నెలల గడచి పోయింది. జిల్లాల్లో ఇంకా కమిటీలు నియమించాల్సిన ఏఎంసీ పాలకవర్గాలు త్వరితగతిన నియమించాల్సి ఉంది. గ్రంథాలయ సంస్థ, పశుగణాభివృద్ధిసంస్థ, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ పదవులకు గట్టిపోటీ ఉంది. నియామకాలు చేపడితే తర్వాత మళ్లీ కొత్తవారికి అవకాశం దక్కుతుంది. ఆ దిశగా ప్రభుత్వం అడుగు వేయాలంటూ కేడర్‌లో చర్చ నడుస్తోంది. అధిష్ఠానం మాత్రం నామినేటెడ్ పదవుల ఎంపిక జాప్యం చేయడం కేడర్‌లో అసంతృప్తి బీజాలను నాటుతోంది.

## మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు






**కాశినాయన ఏప్రిల్ 18 (నవ భూమి ):** మండలంలోని అన్ని గ్రామాలలో క్రైస్తవులు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏసుక్రీస్తు వ్యాఖ్యలు , చదువుతూ చర్చిలో పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్యంగా మహిళలు , పిల్లలు , యువకులు , విద్యార్థులు, నూతన దుస్తులు ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వరికుంట్ల గ్రామంలోని చర్చిలలో ఫాదర్ జయరాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు సిలువ పై ప్రాణాలను అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారుఅన్నారు. వాస్తవానికి గుడ్ ఫ్రైడే అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపల కోసం తన ప్రాణాలను జీసస్ సిలువపై పణంగా పెట్టడాని చెబుతున్నారు.


## గుడ్ ఫ్రైడే రోజు.. క్రైస్తవులకు గుడ్ న్యూస్ అందించారు

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు



**అనంతపురం ఏప్రిల్ 18 నవభూమి :**క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే గుడ్ ఫ్రైడే రోజు.. పాస్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పాస్టర్ల గౌరవవేతనం విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ ఫ్రైడే రోజు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈనేపథ్యంలో అర్బన్ నియోజకవర్గంలో పాస్టర్లు ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రత్యేకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పాస్టర్లంతా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటనపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. 2024 మే నుంచి నవంబర్ వరకు గౌరవ వేతనం విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఒక్కొక్క పాస్టర్ కు రూ. 35,000 చొప్పున పాస్టర్స్ అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో క్రైస్తవులకు, పాస్టర్స్ కు స్వర్ణ యుగం వస్తుందన్నారు. త్వరలోనే సబ్సిడీ లోన్స్, విదేశీ విద్య, జెరూసలేం యాత్ర వంటివి అమలవుతాయన్నారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి క్రైస్తవులను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్రైస్తవులను అన్ని విధాలుగా ఉన్నత స్థితికి చేర్చాలన్న లక్ష్యంతోనే హామీలు ఇచ్చారన్నారు. అందుకనుగుణంగా ఒక్కో హామీని అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుభాష సంఘం రాష్ట్ర నాయకుడు పొట్లూరి హరికృష్ణ, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, రాయలసీమ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కృపాదాసు, పాస్టర్ జీవరత్నం, పాస్టర్ ఉదయ్, పాస్టర్ దానియేలు, పాస్టర్ ఇస్సాకు, తెలుగుదేశం నాయకులు శామ్యూల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళా మృతి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని చీరాల రోడ్డులో ఉన్న అన్నపూర్ణ సినిమా ధియేటర్ ఎదురు గుర్తుతెలియని ఒక మహిళ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఆమె మృతదేహం ప్రస్తుతం బాపట్ల గవర్నమెంట్ ఆసుపత్రి మార్చురిలో ఉంది. ఆమె దగ్గర చేబ్రోలు నుండి బాపట్లకు బస్సు టికెట్ మాత్రమే ఉన్నది. ఈమె వివరాలు ఎవరికైన తెలిసిన యడల బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ - 9440796171, ఎస్సై 9700604530 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## మహా పక్షపాతం

**విశాఖపట్నం-నవభూమి :**జీవీఎంసీ పాలకవర్గం ఏర్పాటైన తర్వాత ఈ నాలుగేళ్లలో నలుగురు ముఖ్యుల వార్డుల్లోనే నిధులు కుమ్మరించారు. మేయర్, ఇద్దరు డిప్యూటీ మేయర్లు, వైసీపీ ఫ్లోర్ లీడర్‌లు తమ వార్డుల్లో అవసరం లేని పనులకు కూడా నిధులను మంజూరు చేయించుకున్నారు. వారి వార్డుల్లో సగటున రూ.25 కోట్లు చొప్పున పబ్లిక్ వర్క్స్ నుంచి ఖర్చు చేశారు. అదే మిగిలిన కార్పొరేటర్ల వార్డుల్లో కనీసం రూ.మూడు కోట్లు దాటలేదు.జీవీఎంసీ పరిధిలో 98 వార్డులు ఉన్నాయి. అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించాలి. సమస్యలు ఎక్కువగా ఉన్న వార్డులకు కాస్త అదనంగా మంజూరు చేయవచ్చు. అయితే అందుకు విరుద్ధంగా జరిగింది. నాలుగేళ్ల కిందట జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఎక్కువ వార్డులను గెలుచుకోవడంతో మేయర్‌గా 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ మేయర్లుగా 52వ వార్డు కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్, 46వ వార్డు కార్పొరేటర్ కట్టమూరి సతీష్ ఎంపికయ్యారు. వైసీపీ ఫ్లోర్ లీడర్‌గా 44వ వార్డు కార్పొరేటర్ బాణాల శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. కౌన్సిల్ ఏర్పడినప్పటి నుంచి జీవీఎంసీలో ఈ నలుగురి హవానే నడిచింది. వారు చెప్పిందల్లా అధికారులు చేశారు. స్వపక్ష కార్పొరేటర్లు కూడా వారికి అడ్డుచెప్పలేని పరిస్థితి ఏర్పడింది.నగర అభివృద్ధిలో భాగంగా చేపట్టే ప్రాజెక్టులు, ప్రత్యేక నిధులతో జరిగే పనులను పక్కనబెడితే జీవీఎంసీ నిధులతో పబ్లిక్ వర్క్స్ కింద చేపట్టే పనులను తమ వార్డులకే అధికశాతం కేటాయించుకున్నారు. మిగిలిన వార్డుల్లో కూడా రోడ్లు, డ్రైనేజీ, సామాజిక భవనాలు, పార్కులు, ఫుట్‌పాత్‌లు, కల్వర్టులు, ప్రహరీ నిర్మాణం వంటి సమస్యలు ఉన్నప్పటికీ పట్టించుకోలేదు. ఆ నలుగురు మాత్రం తమ వార్డుల్లో చిన్నపాటి సమస్య ఉన్నా నిధులను మంజూరుచేసేలా ఒత్తిడి చేసి తమ పనులు పూర్తిచేసుకున్నారు. గత నాలుగేళ్లలో పబ్లిక్ వర్క్స్ కింద ఒక్కో వార్డులో సగటున రూ.మూడు కోట్లు విలువైన అభివృద్ధి పనులు జరిగాయి.

నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ శుక్రవారం 11,ఏప్రిల్ 2025

## నీరులేక ప్రజలకు తప్పని ఇబ్బందులు



**శ్రీకాకుళం-నవభూమి :** జిల్లాలోని ప్రధాన నదులు నాగావళి, వంశధార వేసవి ఆరంభంలోనే అడుగంటిపోతున్నాయి. ఎండ తీవ్రత కారణంగా.. కొద్దిపాటి నీటితో పిక్కటలువల్ల కనిపిస్తున్నాయి. శ్రీకాకుళంలోని నాగావళి నది ద్వారా జిల్లాలో పలు గ్రామాల ప్రజలకు తాగునీరందుతుంది. మూగజీవాలు, పక్షుల దాహం కూడా ఈ నది తీర్చేది. ప్రస్తుతం నది నీరులేక ఎడారిని తలపిస్తోంది. రానున్న కొద్దిరోజుల్లో ఎండల తీవ్రతకు మరింత నీటి ఎద్దడి ఎదురు కానుందని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నగరంలోని మురుగునీరు నదిలో పారుతుండడంతో.. అందులోనే పశువులు సేదతీరుతున్నాయి.గొట్టా బ్యారేజీ.. డెడ్ స్టోరేజీశ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని సుమారు ఏడు మండలాల పరిధిలో వంశధార నది ప్రవహిస్తోంది. రెండున్నర లక్షలకుపైగా ఎకరాలకు సాగునీటితోపాటు తాగునీటి అవసరాలను తీరుస్తున్న వంశధార నది కూడా వెలవెలబోతోంది. ప్రస్తుతం నదిలో నీటి ప్రవాహం లేక హిరమండలంలోని గొట్టాబ్యారేజీ వద్ద నీటి నిల్వ డెడ్ స్టోరేజీకి చేరుకుంది. బ్యారేజీ ఎగువ ప్రాంతమంతా ఇసుక మేటలు కనిపిస్తున్నాయి. ఇన్ఫ్లో పూర్తిగా పడిపోయింది. ఇప్పటికే బ్యారేజీ దిగువన ఉన్న హిరమండలం రక్షిత నీటి పథకానికి నీరు అందక ఇబ్బందులు ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారు. అలాగే గార మండలంలోని బూరవెల్లి నుంచి కళింగపట్నం వరకు ప్రవహించే వంశధార నది అడుగంటిపోయింది. నదీ తీర గ్రామాల్లో బావులు, కుళాయిలు, వ్యవసాయ పంపుసెట్లలో భూగర్భజలాలు బాగా తగ్గిపోయాయి. కొత్తూరు మండల పరిధిలో కూడా వంశధార నదిలో నీటి నిల్వలు తగ్గి.. ఇసుక మేటలే కనిపిస్తున్నాయి. దీంతో నదీ తీరప్రాంత ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ వేసవి ఎలా గట్టెక్కుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

# గోశాలలకు వెళ్లిన కూటమి నేతలు

**తిరుపతి-నవభూమి :** టీటీడీ గోశాలలో ఆవుల మృతిపై అటు వైసీపీ, ఇటు కూటమి నేతల మధ్య 'సవాళ్లపర్వం' నడిచింది. దీనిపై గురువారం తిరుపతిలో హైడ్రామా నెలకొంది. పోలీసుల సూచన మేరకు కూటమి నేతలు మాత్రమే గోశాల సందర్శనకు వెళ్లగా... టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మందీ మార్బలంతో ప్రదర్శనగా బయలుదేరారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలలో వందకు పైగా గోవులు చనిపోయాయంటూ భూమన ఆరోపించడంతో... గోశాలకు వచ్చి చూడాలంటూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. దీనికి స్పందించిన భూమన తాను గురువారం వస్తానని ప్రకటించగా, దీనిని కూటమి నేతలు స్వాగతించారు. అయితే... 'ఒకేసారి రెండు పార్టీల నేతలు గోశాలకు వెళ్లకూడదు. మందీమార్బలంతో కాకుండా ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితో మాత్రమే రావాలి' అని తిరుపతి ఎస్పీ హర్షవర్ధనరాజు స్పష్టం చేశారు. కూటమి, వైసీపీ నేతలకు ఇవే నిబంధనలు వర్తిస్తాయని ప్రకటించారు. అధికార పార్టీ నేతలు దీనిని పాటించగా, మందీమార్బలంతో బయలుదేరిన వైసీపీ నేతలు హైడ్రామా నడిపించారు.భారీ ప్రదర్శనగా...గురువారం ఉదయం వైసీపీ ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, మాజీ మంత్రి రోజా, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంతో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భూమన నివాసానికి చేరుకున్నారు. వారందరితో కలిసి భూమన ప్రదర్శనగా ఎస్వీ గోశాలకు బయలుదేరారు. ఇంతమందిని అనుమతించేది లేదని పోలీసులు అడ్డుకున్నారు. గోశాలలోకి ప్రవేశాన్ని అడ్డుకోబోమని, అయితే ఐదుగురు, వారి వ్యక్తిగత గన్‌మెన్‌కు మాత్రమే అనుమతి ఉందని ముందస్తుగా జారీ చేసిన ఆదేశాలను గుర్తుచేశారు. గోశాల వద్దకు గుంపులుగా రావద్దని విజ్ఞప్తి చేశారు. అయితే, తమను గోశాలకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారంటూ తన ఇంటి ముందే నేతలు, శ్రేణులతో కలిసి భూమన రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు. 'మీ సవాల్‌కు స్పందించి నేను గోశాలకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకున్నారు' అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి చెప్పారు.గోశాలకు రమ్మని భూమనకు సవాల్ విసిరి.. చివరకు ఆయన వెళ్లే సమయానికి అడ్డుకుంటారా అంటూ రోజా తదితరులు విమర్శించారు. పలువురు నేతలు రాజకీయ ఆరోపణలు చేశారు. ఈ విధంగా 45 నిమిషాలకుపైగా నిరసన కొనసాగించారు. భూమనను హౌస్ అరెస్టు చేశారంటూ వైసీపీ శ్రేణులు హంగామా సృష్టించాయి. ఈ ప్రచారాన్ని పోలీసులు ఖండించారు. తాము ఎవరినీ నిర్బంధించలేదని... గోశాలకు ప్రదర్శనగా వెళ్లేందుకు మాత్రమే నిరాకరించామని స్పష్టం చేశారు.గోశాలకు వెళ్లిన కూటమి నేతలు మరోవైపు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు(తిరుపతి), పులివర్తి నాని (చంద్రగిరి), బొజ్జల సుధీర్ రెడ్డి(శ్రీకాళహస్తి), మురళీకృష్ణ



(పూతలపట్టు), థామస్ (గంగాధర నెల్లూరు), గురజాల జగన్మోహన్ (చిత్తూరు)తోపాటు టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, జనసేన, బీజేపీ నేతలు ఉదయం 9.10గంటలకు గోశాల చేరుకున్నారు. ఆవులను పరిశీలించి, అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. వీరు గోశాలలో ఉన్నంతసేపూ పోలీసు యంత్రాంగం వెన్నంటే ఉంది. గోశాల నుంచే ఎమ్మెల్యేలు నాని, సుధీర్ రెడ్డి భూమనకు ఫోన్‌చేసి ఆహ్వానించారు. అసత్య ఆరోపణలు చేసి ఇంట్లో ఉండటం కాదని, గోశాలకు రావాలని కోరారు. అప్పటికే నిరసన నుంచి ఇంట్లోకి వెళ్లిన భూమన.. మళ్లీ భారీగా శ్రేణులతో కలిసి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. టీడీపీ నేతల చాలెంజ్‌పై తాను స్పందించానని, వారు అక్కడ ఉన్నప్పుడే తనను అనుమతించాలని భూమన పోలీసులను కోరారు. మధ్యాహ్నం 1.26గంటలకు కూటమి ఎమ్మెల్యేలు, నేతలు గోశాల సందర్శన పూర్తి చేసుకుని బయటకు వచ్చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, భూమన సవాల్‌ను స్వీకరించి తాము వచ్చామని, గోశాలపై వైసీపీ నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయని విమర్శించారు. అసత్య ఆరోపణలు మానుకోవాలని, వైసీపీ హయాంలో టీటీడీలో ఎన్నో అక్రమాలు జరిగాయని నేతలు ఆరోపించారు.గోడ దూకి వచ్చా: ఎంపీ గురుమూర్తిఇదిలా ఉంటే తిరుపతి వైసీపీ ఎంపీ గురుమూర్తి మాత్రం గోశాలకు చేరుకున్నారు. గోశాలకు రాకుండా కరుణాకర్ రెడ్డిని అడ్డుకున్నారని, తాను వేరేదారిలో గోడదూకి రావాల్సి వచ్చిందని ఎంపీ చెప్పారు. కారులో నేరుగా గోశాలకు వచ్చి గోడదూకి వచ్చానని చెప్పడమేంటని కూటమి ఎమ్మెల్యేలు నిలదీయడంతో ఆయన నీళ్లు నమిలారు. గోడ దూకి రావడం అంటే ప్రధాన గేటు నుంచి కాకుండా వేరే గేటు నుంచి వచ్చానని సమర్థించుకున్నారు. మీతోపాటు ఒక వైసీపీ కార్పొరేటరు కూడా దర్జాగా గోశాలకు వచ్చినప్పుడు కరుణాకర్ రెడ్డి రావడానికి అడ్డంకులు ఏమిటని కూటమి నేతలు నిలదీశారు. ఈ క్రమంలో వాగ్వాదాలు చోటుచేసుకోవడంతో ఎస్పీ జోక్యం చేసుకుని ఎంపీని అక్కడినుంచి పంపేశారు. తర్వాత కొద్దిసేపటికి కూటమి ఎమ్మెల్యేలు కూడా వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.జగన్.. మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దు: దారూనాయక్ మాజీ సీఎం జగన్ కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారూనాయక్ అన్నారు. 'వైసీపీని ప్రజలు ఛీ కొట్టడంతో జగన్ తన ఉనికిని చాటుకోవడానికి కుల రాజకీయాలకు తెరదీశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి క్రిస్టియన్‌లను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. తిరుమలలో గోవులు చనిపోయాయంటూ మరో కుట్రకు తెర లేపారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్‌లో ద్వంద్వ వైఖరి అవలంభించి తిరిగి ముస్లింలను రెచ్చగొడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో వైసీపీ నాయకులు కుట్రలు చేయాలని చూస్తే ఊరుకునేది లేదు' అని దారూనాయక్ హెచ్చరించారు.పోలీసులు అనుమతించలేదు: భూమన గోశాలకు తనను పోలీసు అధికారులు అనుమతించలేదని మీడియా సమావేశంలో భూమన కరుణాకరరెడ్డి చెప్పారు. తనను అర్ధరాత్రి నుంచి పోలీసులు గృహ నిర్బంధం చేశారని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ మించిపోయింది లేదని రేపు, ఎల్లుండి ఎప్పుడు రమ్మన్నా కేవలం ఐదుగురితోనే వస్తామని, గోశాలలో పూడ్చిపెట్టిన గోవులను చూపెడతామని భూమన పేర్కొన్నారు.ఐదేళ్లు దోచుకున్న భూమన, వైవీశ్రీవారిని అపకీర్తిపాలు చేసేందుకు అసత్య ఆరోపణలు: ఎంఎస్ రాజు తిరుమల శ్రీవారిని ఐదేళ్లపాటు దోచుకొన్న భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి శ్రీవారిని అపకీర్తి పాలు చేసేందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యుడు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఆయన మాట్లాడారు. "టీటీడీ గోశాలలో గోవులు మృతి చెందాయని భూమన అసత్య ఆరోపణలు చేశారు. వైసీపీ ఉనికిని కాపాడుకునేందుకు తిరుపతిలో రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. నీతి, నిజాయతీ, దమ్మున్న వ్యక్తి అయితే కూటమి ఎమ్మెల్యేల సవాలును స్వీకరించేవారు. గోశాలను పరిశీలించేందుకు అనుమతి ఇస్తామని, పేర్లు ఇవ్వాలని తిరుపతి ఎస్పీ, డీఎస్పీ చెప్పినా, రాజకీయం చేసేందుకే గురువారం రోడ్లపై నిరసనకు దిగారు. కూటమి అధికారంలోకి వచ్చాక శ్రీవారిపట్ల గౌరవం పెంచేందుకు, వైసీపీ భ్రష్టు పట్టించిన వ్యవస్థలను సరిచేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. కానీ వైసీపీ నేతలు అప్రతిష్ఠపాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదు. మాజీ మంత్రి రోజా ఒక మహిళ అయి ఉండి 'ఆడంగి వెధవలు' అని సంబోధించడం భావ్యం కాదు. గోవులు మరణించాయని అసత్య ప్రచారాలు మానుకోవాలి. శ్రీవారిని అడ్డం పెట్టుకొని వ్యాపారం చేసి దోచుకున్న వారికి కాలం తగిన బుద్ధి చెబుతుంది" అని ఎంఎస్ రాజు హెచ్చరించారు.

## పీజీకి ఫీజు రీయింబర్స్‌మెంట్

**విశాఖపట్నం-నవభూమి :** 'పిల్లలను గొప్పగా చదివించాలి. చదివే అవకాశాన్ని తల్లిదండ్రులు కల్పించాలి. చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకం కాకూడదు. ఆ ఉద్దేశంతోనే పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకువస్తున్నాం.' విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ పీజీ కోర్సులకు ఫీజు రీ యింబర్స్‌మెంట్ పథకాన్ని పునరుద్ధరించే దిశగా చేసిన వ్యాఖ్యలు.ఇంటర్‌లో టాప్ ర్యాంకులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ఆయన ఇటీవల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింపజేస్తామని స్పష్టం చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది నిరుపేద ప్రతిభ కలిగిన విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.వైసీపీ హయాంలో నిలిపివేతగత వైసీపీ ప్రభుత్వం పీజీ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిగా నిలిపేసింది. దీంతో నిరుపేద వర్గాలకు చెందిన వేలాది మంది పీజీ కోర్సులు చేయలేని దుస్థితి ఏర్పడింది.ఏటా ఐదు వేల మందికి మేలు..ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో సుమారు 50కు పైగా ప్రైవేటు పీజీ కాలేజీలు ఉన్నాయి. గతంలో ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పథకాన్ని వర్తింపచేసింది. వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు కాలేజీల్లో పీజీ కోర్సులు చేసే విద్యార్థులకు పథకాన్ని నిలిపేసింది. దీంతో ఆర్థికంగా మెరుగైన విద్యార్థులు మాత్రమే ప్రైవేటు కాలేజీల్లో చేరారు. గత ప్రభుత్వ నిర్ణయంతో అనేక పీజీ కాలేజీల్లో సీట్లు మిగిలిపోయాయి. కూటమి ప్రభుత్వం మళ్లీ పథకాన్ని వర్తించేలా చర్యలు తీసుకోవడంతో విద్యార్థులతోపాటు పీజీ కాలేజీ యాజమాన్యాలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.ఏయూ పరిధిలోని ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లోని కాలేజీల్లో సుమారు ఐదు వేల మంది విద్యార్థులకు పీజీ చేసే అవకాశం లభించనుంది. మేనేజ్‌మెంట్ కోటా సీట్లు పోయినా కనీసం 3,500 మంది పీజీ కోర్సుల్లో చేరేందుకు వీలుంటుంది. ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వం పథకాన్ని వర్తింపజేసే అవకాశం ఉందని సమాచారం. ఈ మేరకు కొద్దిరోజుల్లో ప్రకటన వెలువడుతుందని చెబుతున్నారు.

## వైసీపీ ఎంపీటీసీల హైడ్రామా..?

**ముద్దనూరు-నవభూమి :** ఎంపీడీవో సభాభవనంలో గురువారం ఉదయం 10-30గంటలకు జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం వైసీపీ ఎంపీటీసీలు బహిష్కరించడంతో వాయిదా పడింది. కేవలం ఎంపీపీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఎంపీటీసీ సభ్యత్వం రద్దు అవుతుందన్న కారణంగా వైసీపీ ఎంపీటీసీలు మూకుమ్మడిగా కొన్ని కుంటి సాకులతో హైడ్రామాకు తెరలేపి సమావేశానికి బహిష్కరించి వాయిదా పడేటట్లు చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే...స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో ఉదయం 10-30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలు,ఒక కోఆప్షన్ సభ్యులు ఉన్నారు.వారిలో ముగ్గురు కూటమి సభ్యులు కాగా మిగిలిన వారు వైసీపీకి చెందిన వారే. దీంతో ఎంపీపీగా శెట్టివారిపల్లె ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈయన వరుసగా తొమ్మిది మండల సర్వసభ్య సమావేశాలకు గైర్హాజరైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే సర్వసభ్యసమావేశాలకు గైర్హాజరవుతున్న ఎంపీపీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, పెనికెలపాడు ఎంపీటీసీ ఏసుదాసు, కోఆప్షన్ మెంబర్ ఖదీర్ పై జడ్పీ సీఈవో దృష్టికి తీసుకెళ్లగా సీఈవో ఆదేశాల మేరకు నోటీసులు కూడా ఇచ్చినట్లు అధికారులు చెప్పుకొస్తున్నారు.దీంతో సర్వసభ్య సమావేశం జరిగితే ఏవిధమైన వివరణ ఇవ్వాల్సి వస్తుందో , ఎక్కడ సభ్యత్వం తొలగిస్తారోనని వైసీపీ ఎంపీటీసీ సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా ముద్దనూరు 1, 2 కొర్రపాడు, ఉప్పలూరు, నల్లబల్లె, పెనికెలపాడు, కోఆప్షన్ సభ్యులు ఎంపీడీవో కార్యాలయం చేరుకొని ఎంపీపీ ఛాంబర్‌లో కూర్చొని సర్వసభ్య సమావేశంను బహిష్కరిస్తున్నట్లు నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఒకటిన్నర సంవత్సరం మాత్రమే గౌరవవేతనం అందించారన్నారు. 11గంటలు దాటినా ఎంపీటీసీ సభ్యులు సమావేశ భవనంలోకి రాకపోవడంతో సమావేనికి ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ఏవో అరుం?దతి వైసీపీ ఎంపీటీసీలు ఉన్న ఎంపీపీ చాంబర్‌లోకి వెళ్లి సమావేశం సజావుగా జరిగేందుకు సహకరించాలని బతిమాలారు. ఒక మహిళా అధికారి బతిమాలుతున్నా మహిళా ఎంపీటీసీలు స్పందించకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంకు వచ్చిన ముగ్గురు కూటమి సభ్యుల హాజరుతీసుకున్నారు.

## పోరుమామిళ్లలో కార్డెన సెర్చ్

**పోరుమామిళ్ల-నవభూమి** పోరుమా మిళ్ల మండలంలోని రం గసముద్రం పంచాయతీ సుందరయ్యకాలనీలో పో లీసులు కార్డెన సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగ ంగా ఆయా కాలనీల్లో తనిఖీ నిర్వహించారు. ఎవ రైనా కొత్త వ్యక్తులు అను మానాస్పదంగా ఉన్నారేమోనని సోదాలు నిర్వహించారు. ఎటువంటి రికార్డు లు లేని వాహనాలు చెక్ చేసి ఆరు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనం తరం కాలనీవాసులతో సమావేశం నిర్వహించి ఎవరైనా కొత్త వ్యక్తులు కానీ, అనుమానాస్పద వ్యక్తులు కానీ ఈ ఏరియాలో కనిపించినట్లయితే పోలీసు లకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే లాడ్జిలలో తనిఖీలు చేసి లాడ్జికి వచ్చేవారి ప్రతి ఒక్కరి చిరునామా నమోదు చే సుకోవాలన్నారు. సీసీ కెమెరాలు తప్పక ఏర్పాటు చేసుకోవాల న్నారు. పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి పాల్గొన్నారు.గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు గ్రామాలలో గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కొండాపురం సీఐ మహమ్మద్‌రఫీ, తాళ్లప్రొ ద్దుటూరు ఎస్సై హృషికేశ్వర్‌రెడ్డిలు హెచ్చరించారు. మండలంలోని టీ.కోడూరు. సంకేపల్లె గ్రామాల్లో మంగళవారం తమ సిబ్బందితో కలిసి వారు విస్తృతంగా తనిఖీలు నిర్వ హించారు అనంతరం నిర్వహించిన గ్రామసభలలో వారు మాట్లాడారు. చిన్న చిన్న సమస్యలు వస్తే తమ దృష్టికి తేవాలన్నారు. ప్రశాంత జీవనానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.దొమ్మరనంద్యాలలో పోలీసుల తనిఖీలు మండల పరిధిలోని దొమ్మరనంద్యాల గ్రామంలో మంగళవారం జమ్మలమడుగు రూరల్ సీఐ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గడ్డివాముల్లో, పలు ఇళ్లలో సోదాలు నిర్వహించడంతోపాటు రికార్డులు లేని వాహనాలను తనిఖీలు చేశారు. అనంతరం శివారెడ్డి కాలనీలో గ్రామస్థులకు సమావేశం నిర్వహించి మైలవరం జలాశయం నుంచి కాలువల్లో ప్రవహిస్తున్న నీటిలో ఈత కొట్టేందుకు పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. అలాగే లైసెన్సులు లేకుండా వాహనాలను రోడ్డుపై తిప్పరాదన్నారు. కార్యక్రమంలో మైలవరం, తలమంచిపట్నం ఎస్ఐలు శ్యాంసుందర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### జగన్ అక్రమాస్తుల కేసులో

# దాల్మియా సిమెంట్ ఆస్తులు జప్తు

**అమరావతి-నవభూమి :** జగన్ అక్రమాస్తుల వ్యవహారంలో దాల్మియా భారత్ సిమెంట్ లిమిటెడ్ (డీబీసీఎల్)కు చెందిన రూ.793.34 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. హైదరాబాద్‌లో ఉన్న డీబీసీఎల్ భూమిని ప్రొవిజనల్ ఎటాచ్‌మెంట్ చేశామని, గతంలో ఆ కంపెనీ రూ.377.26 కోట్లతో ఆ భూమిని కొనుగోలు చేసిందని ఈడీ వెల్లడించింది. జగన్మోహన్‌రెడ్డికి చెందిన భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడులపై 2011లో సీబీఐ కేసు నమోదు చేసిందని, ఆ కేసు ఆధారంగా డీబీసీఎల్ ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చామని తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా మనీలాండరింగ్ చట్టాన్ని (2002) ఆ కంపెనీ ఉల్లంఘించినట్లు పేర్కొంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికార పలుకుబడిని ఉపయోగించి ఆయన కుమారుడు జగన్మోహన్‌రెడ్డి భారతీ సిమెంట్స్‌కు భారీ ఎత్తున ఈక్విటీని, రుణాలను సమీకరించారన్న విమర్శలు వెల్లువెత్తాయి. భారతీ సిమెంట్స్ ఈక్విటీ షేర్లు ఐదున్నర కోట్లున్నాయి. రూ.10 ముఖ విలువకే నాలుగున్నర కోట్ల వాటాలను జగన్, ఆయన కంపెనీలు తీసుకోగా..మిగతా షేర్లను దాల్మియా సిమెంట్, ఇండియా సిమెంట్స్ వంటి సంస్థలు, మ్యాట్రిక్స్ ప్రసాద్ వంటి వ్యాపార ప్రముఖులు ఒక్కో షేరుకు రూ.94 నుంచి రూ.175 రేటుతో కొనుగోలు చేయడం గమనార్హం. దాల్మియా సిమెంట్స్ ఆ తర్వాత 2 లక్షల షేర్లను రూ.1,440 రేటుతో కొనుగోలు చేసింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని సీబీఐ గతంలో వెల్లడించింది. తాజాగా ఈడీ అవే అభియోగాలతో డీబీసీఎల్ ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేసింది.న్యాయపరంగా ఎదుర్కొంటాం: డీబీసీఎల్‌తమకు చెందిన రూ.793.34 కోట్ల ఆస్తుల తాత్కాలిక జప్తుపై ఈడీ గత నెల 31న ఉత్తర్వులిచ్చిందని.. ఆ ప్రతిని ఈ నెల 15వ తేదీన తాము అందుకున్నామని డీబీసీఎల్ బుధవారం ప్రకటించింది. ఇది తాత్కాలిక జప్తు మాత్రమేనని.. దీనివల్ల తమ కంపెనీ కార్యకలాపాలకు ఎటువంటి అడ్డంకులూ ఉండవని, యథాతథంగా కొనసాగుతాయని తెలిపింది. ఈడీ ఆదేశాలను న్యాయపరంగా ఎదుర్కొంటామని పేర్కొంది.ఉత్పత్తి ప్రారంభించకుండానే ప్రతిఫలం2007లో భారతీ సిమెంట్స్ పెట్టిన జగన్.. 2009 ఆగస్టు 27న తన వాటా నుంచి 2,27,584 షేర్లను ఒక్కొక్కటీ రూ.1,450 ధరకు మ్యాట్రిక్స్ ప్రసాద్‌కు చెందిన అల్ఫావిల్లాస్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ఫా అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు విక్రయించారు. జగన్‌కు రూ.33 కోట్లు దక్కాయి. భారతీ సిమెంట్స్ ఉత్పత్తిని




ప్రారంభించక ముందే ఆయనకు భారీ ప్రతిఫలం దక్కిందన్న మాట. ఈ మొత్తంతో ఆయన పెట్టిన పెట్టుబడి మొత్తం వెనక్కి వచ్చేసింది. విక్రయించిన ఈ షేర్లు జగన్ వాటాలో ఒక శాతం కంటే తక్కువే. ఆయన తండ్రి అధికార పగ్గాలు చేపట్టాక భారతీ సిమెంట్స్‌లోకి అక్రమ పెట్టుబడులు రప్పించే దందాసాగింది. అప్పటి గనుల శాఖ డైరెక్టర్ వి.రాజగోపాల్ పక్కా స్కెచ్‌తో సాగిన అడ్డగోలు దోపిడీ బాగోతం అప్పట్లో విమర్శలకు కేంద్ర బిందువైంది. వైఎస్ కుటుంబం తమకు సన్నిహితంగా ఉండే సజ్జల కుటుంబాన్ని వినియోగించుకుని సాగించిన అక్రమాలు బయటకు వచ్చాయి. అప్పటి గనుల శాఖ సంయుక్త కార్యదర్శి ఎ.దయాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కె.వెంకట్రావు సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాలతో.. ఆనాడు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలింది. కడప జిల్లా నవాబుపేట తాలమంచిపట్నంలో 1,017 ఎకరాల సున్నపురాయి నిక్షేపాల ప్రాస్పెక్టింగ్ లీజుకోసం 1997లో జయా మినరల్స్ దరఖాస్తు చేసుకుంది. నాటి గనుల శాఖ జేడీ మేనకేతన్ రెడ్డి ఈ సంస్థకు సిమెంట్ ప్లాంటు ఏర్పాటు చేసే అర్హత లేదని స్పష్టంచేశారు. దరఖాస్తుదారుడి వివరణ కోరారు. కానీ స్పందన లేదు. 2004లో రాజశేఖర్‌రెడ్డి గద్దెనెక్కాక ఈ ఫైలు ఒక్కసారిగా కదిలింది. ఇదే సంస్థ నుంచి మరో దరఖాస్తును స్వీకరించారు. ఎన్నో ఏళ్లు స్పందించని కంపెనీకి ప్రాస్పెక్టింగ్ లైసెన్సు మంజూరు చేసేలా రాజగోపాల్ ప్రతిపాదనలు పంపారు. దరఖాస్తు చేసిన జయా మినరల్స్‌కు కాకుండా ఈశ్వర్ సిమెంట్స్‌కు లీజు బదిలీ చేయాలని షరతు విధించడం గమనార్హం. తర్వాత ఇవి ఈశ్వర్ నుంచి రఘురామ్‌కు, దాని పేరు మారాక భారతీ సిమెంట్స్‌కు బదిలీ అయ్యాయి.

## సమస్యల పరిష్కారానికే 'పల్లెనిద్ర'



**అరసవల్లి-నవభూమి :** సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకే పల్లెనిద్ర నిర్వహిస్తున్నట్టు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బుధవారం రాత్రి నగరంలోని సీపన్నాయుడుపేట కమ్యూనిటీ హాల్‌లో ఆయన పల్లెనిద్ర చేశారు. అనంతరం గురువారం ఉదయం సీపన్నాయుడుపేట, ఫాజుల్‌బాగ్‌పేట ప్రాంతాల్లోని అన్ని వీధుల్లో పర్యటించి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అన్నివీధుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని, వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలపై దృష్టి సారించి స మస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వీటికి సం బంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేశామని, పనులు త్వరలోనే ప్రాంభిస్తామని తెలిపారు. కార్య క్రమంలో తహసీల్దార్ గణపతిరావు, రెవెన్యూ సిబ్బంది, మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులంతా సహకరించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులతో ఆయన గురువారం సమీక్ష సమీక్షించారు. రైతులకు ఎరువులు, విత్తనాలను సకాలంలో అందజేయాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువులు, పురుగు మందులను రైతులకు అందించాలన్నారు. అలాగే నగరంలోని టౌన్‌హాలు రోడ్డులో, డే అండ్ నైట్ జంక్షన్, మునిసిపల్ కార్యాలయం వెనుక వాటర్ ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

## ఆప్కాస్‌లోనే కొనసాగించాలి

**అరసవల్లి-నవభూమి :** ఔట్‌సోరింగ్ ఉద్యోగులను ఆప్కాస్‌లోనే కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సూరయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం స్థానిక నగర కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీతాలు పెంచాలని, పదవీ విరమణ వయసు 62కు పెంచాలని, అక్రమ తొలగింపులు ఆపాలని, కార్మికులకు పనిముట్లు, సెలవులు ఇవ్వాలని కోరారు. నగర పరిధికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఏపీ మునిసిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం, నాయకులు కె.రాజు. ఎ.శంకర్, యుగంధర్, రాజశేఖర్, చిట్టి, దేవసంతోష్, పార్వతి, మాధవి, ఈశ్వరమ్మ, మల్లెమ్మ, ఇంజనీరింగ్ నాయకులు గిరిజాశంకర్, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



# సురక్షిత తాగునీరే ప్రభుత్వ లక్ష్యం : డిప్యూటీ స్పీకర్

**ఆకివీడు-నవభూమి :** నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే ల క్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ స్పీక ర్ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. కాళ్ళ మండలం ఏలూరుపాడులో సుమారు రూ.14లక్షలతో నిర్మించిన మైక్రో ఫిల్టర్స్, హై స్కూల్‌లో వాలీబాల్, షటిల్ కోర్టులను గ్రామ సర్పంచ్ భూపతిరాజు జగ్గరాజుతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. గ్రామానికి చెందిన రైతు నాయకులు మంతెన రవివర్మ తన తండ్రి సూర్యనారాయణరాజు పేరిట ఉండి నియోజకవర్గ ఇన్‌స్ట్రక్చర్ ఫండ్‌కు లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యేకి అందజేశారు. అనంతరం గ్రామస్థులు రఘురామకృష్ణరాజును సత్కరించారు. టీడీపీ గ్రామాధ్యక్షుడు మంతెన ఆంజనేయరాజు, వక్కపట్ల హరిబాబు, ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు, సెక్యూరిటీ వాసు, మంతెన రవివర్మ తదితరులు పాల్గొన్నారు. పాలకోడేరు మండలం పెన్నాడలో మంచినీటి చెరువును పరిశీలించి ఆయన మాట్లాడారు. చెరువుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవికోడు కాలువ నుంచి రూ.55 లక్షల నిధులతో నేరుగా స్వచ్ఛమైన మంచినీటిని రెండు నెలల్లో గ్రామ స్థులకు అందజేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ జిల్లా అనూషసత్యనారాయణ, తహసీల్దార్ ఎన్.భారతి విజయలక్ష్మి



పాల్గొన్నారు. ఆకివీ డులో స్థానిక వెంకటలక్ష్మి థియేటర్ వెనుక భాగంలో వున్న ఖాళీ స్థలాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాల నిమిత్తం రెతు బజారు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. టీడీపీ మండలపట్టణ అధ్యక్షకార్యదర్శులు మోటుపల్లి రామవరప్రసాద్, బొల్లా వెంకట్రావు, నౌకట్ల రామారావు, గంధం ఉమా, మాజీ సర్పంచ్ గొంట్లా గణపతి తదితరులు ఉన్నారు.